


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం


## Voice of the leader

ప్రధాని నరేంద్ర మోడీ గారి మాతృమూర్తి అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరటం విచారకరం. వారు త్వరితగతిన కోలుకోవాలని ప్రార్థిద్దాం.



వాతావరణం

30° ▾24°-32° గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

శుక్ర 31° | శని 31° | ఆది 32°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# మహా విషాదం

## 8 మంది టిడిపి కార్యకర్తల మృతి

“ టిడిపి అధినేత పర్యటనలో మహా విషాదం చోటుచేసుకుంది. తోపులాటలో ప్రమాదవశాత్తు కాలువలో పడి 8 మంది కార్యకర్తలు మృతిచెందారు. పార్టీ కోసం ప్రాణత్యాగం చేసిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 10లక్షలు ఎక్స్ గ్రేషియో తోపాటు వారి పిల్లల చదువు బాధ్యత ఎన్టీఆర్ ట్రస్ట్ చేపడుతుందని చంద్రబాబు హామీ ఇద్చారు.

తెలుగుదేశం పార్టీ అధినేత పర్యటనలో బుధవారం రాత్రి అపశృతి చోటుచేసుకుంది. తోపులాటలో ప్రమాదవశాత్తు మురుగునీటి కాలువలో పడి 8 మంది టిడిపి కార్యకర్తలు మృతి చెందారు. మరో నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చంద్రబాబు సభకు భారీగా ప్రజలు తరలి రావడంతో వారిని అదుపుచేయుటం కష్టసాధ్యం అయింది. రోడ్ షోలో చంద్రబాబు వాహన శ్రేణితో పాటు వేలాది మంది ఆయనను అనుసరించారు. సభ జరిగే ప్రాంతానికి చేరుకునే సమయానికి అప్పటికే అక్కడ భారీ జనసందోహం వుంది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగి 11 మంది పక్కనే వున్న గుండంకట్ట ఔట్ లెట్ కాలువలో పడిపోయారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా కందుకూరులో రోడ్ షో నిర్వహించి అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బహిరంగ సభలో మాట్లాడేందుకు సిద్ధమయ్యారు. సభకు అంచనాలకు మించి జనం తరలివచ్చారు. ఈ నేపథ్యంలోనే ఈ దుర్ఘటన చోటుచేసుకున్నది. అది చూసిన చంద్రబాబు ప్రసంగాన్ని నిలిపివేసి వారందరినీ ఆసుపత్రికి పంపించే ఏర్పాటు చేశారు. పార్టీ నాయకులను ఆసుపత్రికి పంపించి వారికి అవసరమైన వైద్య సహాయం అందించాల్సిందిగా సూచించారు. అవసరమైన పక్షంలో తన కాన్వాయ్‌లో వున్న అంబులెన్స్‌ను తీసుకెళ్లాల్సిందిగా చెప్పారు. ఈ సంఘటనతో చంద్రబాబు మనస్థాపానికి గురయ్యారు. ఆసుపత్రికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. వారి యోగక్షేమాలు తెలుసుకున్న తర్వాతే మీటింగ్ కొనసాగిస్తాను అని విషణ్ణ వదనంతో తాను పయనిస్తున్న వాహనం పైనే నిలుచుండి పోయారు. కొద్దిసేపటి తర్వాత ఆసుపత్రిలో 8 మంది మరణించినట్లు తెలియటంతో చంద్రబాబు వెంటనే ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం ఆ బహిరంగ సభనే సంతాపసభగా మార్చి రెండు నిమిషాలు మౌనం పాటించి సభ ముగించారు. మరణించిన కార్యకర్తల కుటుంబాలకు టిడిపి అండగా వుంటుందని హామీ ఇచ్చారు. గాయపడిన వారు కోలుకునే వరకూ పార్టీ అండగా ఉంటుందన్నారు

LISTEN WATCH

## అభిప్రాయం

ఎపీలో స్టేట్ స్పాన్సర్డ్ టెర్రరిజం నడుస్తోందన్న అఖిలపక్ష వాదన సరైనదేనా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 92% | 5% | 3% |

రేపటి ప్రశ్న : సిఎం డిల్లీ పర్యటన రాష్ట్ర ప్రయోజనాల కోసమని భావిస్తున్నారా?

## కొత్త సొబగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

## చైతన్య దీపిక




పక్క రాష్ట్రానికి తరలించిన సీబీఐ కేసుకోసం మాట్లాడటానికే కదా!

## లోకేష్ పాదయాత్ర 'యువగళం'

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనవరి 27వ తేదీ నుంచి చేపట్టనున్న పాద యాత్రకు యువగళం అని పేరుపెట్టారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు గతంలో చేసిన పాదయాత్రలకు భిన్నంగా లోకేష్ పాదయాత్ర జరగనున్నది. ప్రధానంగా యువతను లక్ష్యంగా చేసుకొని తలపెట్టిన ఈ పాదయాత్ర వంద నియోజకవర్గాలలో 4 వేల కిలోమీటర్ల పొడవున ఈ పాదయాత్ర కొనసాగనున్నది. యువతరం ఎదుర్కొంటున్న సమస్యలు, నిరుద్యోగం, ఉపాధి వంటి వాటికి పరిష్కారం ఏమిటి? యువత ఆకాంక్షలు ఏ విధంగా వున్నాయి? తదితర అంశాలపై అభిప్రాయాలు క్రోడీకరించి రాష్ట్ర అభివృద్ధి అజెండా రూపొందించటం లోకేష్ లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. రాష్ట్ర రాజకీయాలలో లోకేష్ పాదయాత్ర ఒక మైలురాయిగా నిలిచిపోనున్నది.

ఉత్తరాంధ్ర పేజీ 2



కందుకూరులో ఘటన కలచివేసింది: అచ్చెన్నాయుడు

రాష్ట్రీయం పేజీ 7



కందుకూరులో విషాదం బాధాకరం: నారా లోకేష్

ప్రజావాణి పేజీ 9



మారణాయుధాల అక్రమ రవాణాలో వైసిపి నేతలు

చైతన్యరథం పేజీ 14




యువగళం లోగో ఆవిష్కరిస్తున్న పార్టీ నేతలు

చైతన్యరథం

https://www.telugudesam.org/



కందుకూరు ఘటన కలచివేసింది. ఏడుగురు కార్యకర్తల మృతి పార్టీకి తీరని లోటు. వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుంది.

- అచ్చెన్నాయుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు

మంచిరోజులెప్పుడు

తెలుసుకోండి

## రాక్షస పాలనకు చరమగీతం పాడాలి

పలాస నియోజకవర్గం, వజ్రపు కొత్తూరు మండలం గరుడబద్ర పంచాయతీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి టిడిపి నేతలు నిర్వహించారు. రాష్ట్రంలో వైసిపి పాలన భయంకరంగా ఉందని, రాక్షస పాలన పోవాలంటే టిడిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి అధ్యక్షుడు సూరాడ మోహనరావు అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను, అసమర్ధతను ప్రజలకు వివరించారు.

అధ్వానం

## వైసిపి పాలనలో ప్రజలకు తప్పని ఇబ్బందులు

గాజువాకలోని 65వ వార్డులో, బాపూజీ కాలనీలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు పాల్గొన్నారు. చెత్త పన్నులు రద్దు చేయాలని, నిత్యావసర ధరలు, కరెంటు బిల్లులు ఎక్కువ వస్తున్నాయని తెలిపారు. పింఛన్లు తొలగించారని వృద్ధులు వాపోయారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలన్నారు.

పిలుపు

## వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సీఎం చేయాలి

పాయకరావుపేట మండలం కందిపూడి, రాజగోపాలపురం, కుమారపురం గ్రామాల్లో టీడీపీ శ్రేణులు ఇదేం ఖర్మ రాష్ట్రానికి నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత హాజరయ్యారు. వైసీపీ ప్రభుత్వ విధానాలను మాజీ ఎమ్మెల్యే అనిత ఎండగట్టారు. ప్రజలంతా టీడీపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సీఎం చేయాలని కోరారు.



# వైసిపి పాలనలో వలస వెళ్లిపోతున్న గిరిజనులు

- ఉపాధి అవకాశాలు లేక అల్లాడుతున్న గిరిజనులు
- సాలూరు ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి

నియోజకవర్గం లో ఉన్న గిరిజనులు వలస పోతున్నారని తెలుగుదేశం పార్టీ సాలూరు ఇన్‌చార్జి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. జగన్ ప్రభుత్వంలో గిరిజనులు అన్ని రకాలుగా దెబ్బతిన్నారని విమర్శించారు. గిరిజనులకు ఉపాధి అవకాశాలు దెబ్బతిని వలస పోతున్నారన్నారు. గడచిన మూడున్నర సంవత్సరాలలో గిరిజనులకు అన్యాయం చేస్తూ గత టిడిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు తిలోదకాలు ఇచ్చిందని, ఉద్యోగాలు లేవు, ఉపాధి లేదన్నారు. ప్రభుత్వానికి గిరిజనులంటే చిన్నచూపు తగదన్నారు. ఏ గ్రామం వెళ్ళిన, గిరిజన మహిళలు, చదువుకున్న యువకులు జగన్ ప్రభుత్వం కారణంగా ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పి శాపనార్థాలు పెడుతున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, మాయ మాటలను నమ్మి ఓట్లు వేశామని, ఈసారి అటువంటి పొరపాటు చెయ్యమని ఖరాఖండీగా చెబుతున్నారని, దీన్నిబట్టి ప్రభుత్వంపై వ్యతిరేకత ఉందని ఆమె అన్నారు. టీడీపీ హయాంలో నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేవన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గుదిబండలా మారాయని విమర్శించారు.

# నర్సీపట్నానికి జగన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు నర్సీపట్నంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు డిమాండ్ చేశారు. సీఎంకు వినతిపత్రం అందజేయడానికి అధికారులు అనుమతి ఇవ్వకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా రోడ్లకిరువైపులా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో చిరు వ్యాపారుల ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ముఖ్యమంత్రి పర్యటించే దారిలో షాపులన్నీ మూసివేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

ఇదేం పాలన

## పెన్షన్ల తొలగింపు దారుణం

పింఛన్లను తొలగించడం దారుణమని అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు. కుంటిసాకులు చెబుతూ వృద్ధులకు, వికలాంగులకు వచ్చే పింఛన్లను తొలగించడం ఏంటని ప్రశ్నించారు. తక్షణమే వారికి పింఛన్లు పునరుద్ధరించాలని కోరారు.



ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం భామిని మండలం బత్తిలి, పసుకుడి గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

LISTEN



## తిట్ల బాధ్యతను కలెక్టర్‌లకు అప్పగించారా?

ఇప్పటివరకు మంత్రులచే తిట్టించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇకనుంచి తిట్ల దండకం బాధ్యతను జిల్లా కలెక్టర్లకు అప్పగించారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ఆరోపించారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఇచ్చే పెన్షన్లలో నూటికి 30% వరకు కోత విధించారని ఆరోపించారు. ప్రజాస్వామ్య చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కలెక్టర్ల వ్యవస్థను దుర్వినియోగపరిచే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల పేరిట బటన్ నొక్కుతాను, బటన్ నొక్కుతాను అని పదే పదే చెబుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ఈనెల 29వ తేదీన నర్సీపట్నంకి ఎందుకు వస్తున్నారో చెప్పాలని, రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. జగన్ నిర్వహించే సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చే పరిస్థితి ఉందా? అని రామ్ ప్రశ్నించారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/



ప్రభుత్వం అందించే పింఛన్ల ఆధారంగా పేదలు జీవిస్తున్నారు. వాటిని రద్దు చేయడం అన్యాయం. తిరిగి పునరుద్ధరించే వరకు టిడిపి ఆధ్వర్యంలో పోరాటం చేస్తాం.
-నిమ్మకాయల చినరాజప్ప, పెద్దాపురం ఎమ్మెల్యే

# రైతు సమస్యలు పరిష్కరించకుంటే అమరావతి వరకు సైకిల్ యాత్ర

-పండించిన ధాన్యాన్ని కొనాలి
-ఉండి ఎమ్మెల్యే రామరాజు

రైతుల సమస్యలు పరిష్కరించకుంటే అమరావతి వరకైనా సైకిల్ యాత్ర కొనసాగించడానికి సిద్ధమని ఉండి ఎమ్మెల్యే రామరాజు ప్రకటించారు. ఆక్వా రైతులకు రూపాయిన్నరకే విద్యుత్, రైతులు పండించిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేయాలన్న డిమాండ్లతో ఎమ్మెల్యే చేపట్టిన సైకిల్‌యాత్ర ఉండి మండలానికి చేరుకుంది. యండగండి నుంచి సైకిల్‌పై ఉణుదుర్రు, రాయనిగూడెం, ఖండ్రిక, పాందువ్వ, ఆరేడు, కలిగొట్ల, కోలమూరు, పాములపర్రు, ఉండి, ఎన్‌ఆర్‌పీ అగ్రహారం వరకు సాగింది.



LISTEN

కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో కొనసాగుతోంది.కార్యక్రమంలో రామగంటలయ్య, రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తం

అవసరం

### వచ్చే ఎన్నికల్లో జగన్ జెండా పీకేద్దాం: వలవల

ప్రజలను నట్టేటా ముంచుతున్న జగన్ జెండాను పీకేద్దాం అని తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి వలవల మల్లికార్జునరావు అన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. బాబ్జి మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగుతోందన్నారు. కరెంట్ బిల్లులు ఎక్కువ వస్తున్నాయన్న నెపంతో పేద వర్గాల పింఛన్లను తొలగించడం దారుణమన్నారు.

ఉత్సాహం

### యువగళంకు ఆల్ ద బెస్ట్:దాసరి శ్యామ్ చంద్ర శేషు

నారా లోకేష్ రాష్ట్ర పాదయాత్ర పెను సంచలనం సృష్టించనున్న దని అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. జనవరి 27 నుంచి యువగళం పేరుతో లోకేష్ చేపట్టనున్న పాదయాత్రకు శ్రీకారం చుడుతూ పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షుడు అచ్చెన్నాయుడు బుధవారం పతాకాన్ని ఆవిష్కరించారని శేషు తెలిపారు.కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు 4 వేల కిలోమీటర్ల పాదయాత్రకు లోకేష్ సిద్ధమవుతున్నారన్నారు.

సవాల్

### ఆర్థిక పరిస్థితిపై చర్చకు వెనకడుగు వేసిన జగన్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై చర్చకు తాను విసిరిన సవాల్‌పై ముఖ్యమంత్రి జగన్ వెనకడుగు వేశారని ఆర్థికశాఖ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఎద్దేవా చేశారు.కోటనందూరులో మండల పార్టీ అధ్యక్షుడు గాడి రాజుబాబు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. యనమల మాట్లాడుతూ అభివృద్ధి దిశగా పయనిస్తున్న ఆంధ్రప్రదేశ్‌ని అధోగతి పట్టించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. ప్రకటనలకే పరిమితమైన జగన్ అవినీతిలో ముందున్నాడన్నారు.

## జగ్గంపేట వైసిపి నుంచి భారీగా తెలుగుదేశంలోకి చేరిక: జ్యోతుల

జగ్గంపేటలో వైసిపి నుంచి టిడిపిలోకి భారీగా చేరారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా స్వాగతించారు. వైసిపి నాయకులు సంగిరెడ్డి రమేష్ ఆధ్వర్యంలో సంగిరెడ్డి వెంకటరమణ, కారుముజ్జి రామ కృష్ణ, కారుముజ్జి శ్రీనివాస్, కారుముజ్జి శరత్ కుమార్, దానేడి పెద్దకాపు, సంగిరెడ్డి ప్రసాద్, సంగిరెడ్డి శివకుమార్, పత్తిగిల్లి నాగరాజు, పత్తిగిల్లి రవి, చింతా నాగేశ్వరరావు, కూరాకుల వెంకట్రావు, సుంకర రవికృష్ణ, సుంకర రవికుమార్, పెద్దారపు నాగబాబు, సిరికి మణికంఠ, మొండి శివరాం శ్రీరామ్, పెద్దారపు శివ తెలుగుదేశం పార్టీలో చేరారు.

విసుగుచెందాం

### వైసిపిలో గుర్తింపు లేదు: రమేష్

టిడిపిలోకి చేరిన వైసిపి నాయకులు సంగిరెడ్డి రమేష్ మాట్లాడుతూ వైసిపి జెండా పట్టుకున్న కార్య కర్తకు గుర్తింపు లేదన్నారు. ప్రజలపై పెనుభారాలు మోపి ప్రజలు కష్టాలు పడడానికి కారణమైందని అన్నారు. జ్యోతుల నెహ్రూ నాయ కత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

పట్టుదల

### తుని నుంచి యనమల కృష్ణుడిని గెలిపించుకుంటాం

శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు, నాలుగు మండలాల టిడిపి ప్రెసిడెంట్లు గాడి రాజుబాబు, యినుగంటి సత్యనారా యణ, అప్పన రమేష్, చొక్కా అప్పారావుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో కోటనందూరు గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం జరిగింది. సమావేశంలో యనమల కృష్ణుడుకు టికెట్ ఇవ్వాలని ముక్తకంఠంతో తెలిపారు. తుని నియోజకవర్గంలో యనమల కృష్ణుడును గెలిపించుకుంటామని యనమల రామకృష్ణుడుకు తెలిపారు. మీ అభిప్రాయాన్ని అధిష్టాన దృష్టికి తీసుకువెళ్తానని యనమల రామకృష్ణుడు తెలిపారు.



LISTEN

పాలకొల్లు సంగం చెరువు గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంగర రామమోహన్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, టిడిపి నాయకులు

చైతన్యరథం

https://www.telugudesam.org/

రైతుల సమస్యలు పరిష్కరించరు, నిత్యావసర ధరలు తగ్గించరు, అభివృద్ధి వైపు కన్నెత్తి చూడరు.. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా..? అనే అనుమానం కలుగుతోంది.

– బచ్చుల అర్జునుడు, టిడిపి గన్నవరం ఇన్‌చార్జి



# టిడిపి ఎస్సీ సెల్ నిరసనకు ఖాకీల అడ్డు నాయకుల హౌస్ అరెస్టు, నోటీసులు

అడ్డుగా..

షెడ్యూల్ కులాల కోసం ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలను రద్దుచేసి, ఎస్సీల అభివృద్ధిని అడ్డుకుంటున్న సీఎం జగన్ నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా, సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ కార్యాలయ ముట్టడికి పోలీసులు అడ్డుపడ్డారు. అనుమతి లేదంటూ ఎక్కడికక్కడ టిడిపి నాయకులను అడ్డుకున్నారు. కొందరికి ముందస్తు నోటీసులు జారీ చేయగా, మరికొందరిని హౌస్ అరెస్టు చేశారు. మంగళగిరి నియోజకవర్గ టిడిపి దళిత నాయకులు వేమూరి మైనర్ బాబు, దొప్పలపూడి జ్యోతి బసు, యర్రగుంట్ల భాగ్యారావును అక్రమంగా అరెస్ట్ చేసి ఆయా పరిధిలోని పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా టిడిపి గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేమూరి మైనర్ బాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల ఓట్లతోనే జగన్‌కు 151 సీట్లు వచ్చాయన్నారు. ఇప్పుడు దళితులపైనే దాడులు, హత్యలు, నిర్బంధాలు చేయిస్తున్నాడన్నారు. దళితులపై దాడులు చేసే వైసిపి నాయకులకు బెయిల్ ఇప్పించడం, అండగా నిలవడం దుర్మార్గమన్నారు. రావాలి జగన్ అన్న వారంతా ఇప్పుడు పోవాలి జగన్ అంటున్నారని పేర్కొన్నారు.

అక్రమంగా..

## అవనిగడ్డలో టిడిపి నేతల అరెస్టు

అవనిగడ్డ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దిరిశం వెంకట్రావుకు ఘంటసాల పోలీసులు ముందే నోటీసులు ఇచ్చి హౌస్ అరెస్టు చేశారు. ఎస్సీ సెల్ నిరసనకు అనుమతి లేదంటూ ఆయనను ఇంటిలోనే నిర్బంధించారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి లో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గంలోని పెనుగంచిప్రోలు మండలం సుబ్బాయిగూడెం, కొలికళ్లలో స్థానిక సమస్యలు రాసుకుంటున్న టిడిపి నేత శ్రీరాం తాతయ్య



LISTEN

ఎస్సీ వెల్ఫేర్ కార్యాలయ ముట్టడికి వెళ్తున్న టిడిపి ఎస్సీ సెల్ నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద రోడ్డుపై నిరసన తెలుపుతున్న నాయకులు

పోరాటం

## మంగళగిరిలోని టిడిపి కార్యాలయం వద్ద ఉద్రిక్తత

ఎస్సీలకు సంక్షేమ పథకాలు అందకుండా చేస్తున్న జగన్ ప్రభుత్వ నిరంకుశ విధానాలను నిరసిస్తూ ఎస్సీ వెల్ఫేర్ కార్యాలయం ముట్టడికి బయల్దేరిన టిడిపి ఎస్సీ సెల్ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. నిరసనకు అనుమతి లేదంటూ నాయకులను ముందుకు కదలకుండా అడ్డగించారు. పోలీసుల తీరును నిరసిస్తూ టిడిపి నేతలు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. అక్కడ కూడా ఆందోళన చేయడానికి వీల్లేదన్న పోలీసులకు వ్యతిరేకంగా నాయకులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో టిడిపి ఎస్సీ సెల్ నేతలు, పోలీసులకు మధ్య వాగ్వాదం నడిచింది. దీంతో పోలీసులు ఆందోళనను అడ్డగించి ఎస్సీ సెల్ నాయకులను అరెస్టు చేశారు. టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు మాట్లాడుతూ దళితులకు జరిగిన అన్యాయంపై ప్రశ్నిస్తుంటే అరెస్టులు చేస్తున్నారన్నారు. పోలీసులను కాపలా పెట్టి సోషల్ వెల్ఫేర్ కార్యాలయం వద్ద పహారా కాశారన్నారు. దళితుల అభివృద్ధి కోసం టిడిపి ప్రవేశపెట్టిన 27 పథకాలను ఎందుకు నిలిపి వేశారని ప్రశ్నించారు. అనంతబాబు అనే దళితుడు హత్యకు గురైతే హంతకులను ప్రభుత్వం కాపాడుతోందని అన్నారు.

సంక్షిప్తం

పర్యటన

## జగన్ అసమర్థ పాలనలో అభివృద్ధి శూన్యం

జగన్ అసమర్థ పాలనలో అభివృద్ధి శూన్యమని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా ఆయన మైలవరం నియోజకవర్గంలోని జి.కొండూరు మండలం కందులపాడు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ తాము గ్రామాల్లో పర్యటిస్తుండగా, ప్రతి ఇంట్లో, ప్రతి ఒక్కరి నోట్లో నుంచి 'ఇదేం కర్మ మనకు..' అనే మాటే వినిపించిందని పేర్కొన్నారు.

ఆవేదన

## విశ్వాసం కోల్పోయిన వైసిపి ప్రభుత్వం

టిడిపి అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు చిలకలూరిపేటలోని 13, 14 వార్డుల తెలుగు మహిళల ఆధ్వర్యంలో బుధవారం 'మాటా-మంతి' నిర్వహించారు. టిడిపి మహిళా నేతలు స్థానిక మహిళలతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విశ్వాసం కోల్పోయిందని, ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీలపై దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు.

ఆందోళన

## విస్సన్నపేటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..'

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు బుధవారం తిరువూరు నియోజకవర్గంలోని విస్సన్నపేట మండలం చంద్రుపట్ల గ్రామంలో పర్యటించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్ ఆధ్వర్యంలోని టిడిపి నేతల బృందం ఇంటింటికీ తిరిగి సమస్యలు అడిగి తెలుసుకుంది. కరపత్రాలు పంచింది. త్వరలోనే టిడిపి ప్రభుత్వం వస్తుందని, అధైర్యపడొద్దని భరోసా ఇచ్చింది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

# దక్షిణ కోస్తా



వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్యతరగతి కుటుంబాల బతుకు భారంగా మారింది. నిబంధనల పేరుతో పెన్షన్‌లను తొలగించడం దారుణం.

- డా॥ పాశం సునీల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే

## ఇదేం పాలన

**తెలుసుకోండి**

### రైతుల ఆత్మహత్యల్లో ఏపీది రెండోస్థానం

రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్‌ను రెండో స్థానంలో నిలిపిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అద్దంకి టిడిపి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఒకవైపు నిరుద్యోగ సమస్య, నిత్యవస ధరలు ఆకాశాన్ని అంటుతుంటే మరొకవైపు ఇసుక దోపిడీ కారణంగా భవన నిర్మాణ కార్మికులు ఉపాధిని కోల్పోయారని రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.

**పిలుపు**

### సామాన్యుడికి న్యాయం కావాలంటే టిడిపిని గెలిపించాలి

ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని స్థానిక 28వ వార్డులో టిడిపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మౌలాలి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర అభివృద్ధికి. సామాన్యుడికి న్యాయం జరిగేందుకు టిడిపిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**సూచన**

### వైసిపి ప్రభుత్వంపై ప్రజాభిప్రాయ సేకరణ

నెల్లూరు 11వ క్లస్టర్ టిడిపి ఇంచార్జ్, నెల్లూరు పార్లమెంట్ మీడియా కో- ఆర్డినేటర్ జలదంకి సుధాకర్ సూచన మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గం గొల్ల కందుకూరు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజాభిప్రాయం సేకరించడం జరిగింది. పెంచలయ్య, సీనయ్య, మస్తానయ్య, వెంకయ్య, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.



LISTEN

మార్కాపురం 28వ వార్డులోని 70, 71వ బూత్‌లలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి జరిగింది. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, టిడిపి నేతలు పాల్గొన్నారు.

# జగన్‌కు దమ్ముంటే ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**ధైర్యం ఉందా?**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దమ్ముంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సవాల్ విసిరారు. చంద్రబాబు కందుకూరు పర్యటన ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చిన ఆయన స్థానిక టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం కన్నా తక్కువ అప్పు చేశామని జగన్ నిస్సిగ్గుగా అబద్దాలు ఆడుతున్నాడని విమర్శించారు. ప్రభుత్వ అప్పు ఎంత, కార్పొరేషన్ల వారీగా అప్పు ఎంత, ఉద్యోగులకు సంస్థలకు ఇవ్వాల్సిన బకాయి ఎంత, పెండింగ్ బిల్లులు ఎంత అన్న అంశాలపై దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని ఛాలెంజ్ చేశారు. ముఖ్యమంత్రిగా ఉండి అంత తేలికగా అబద్దాలు ఆడితే ఎట్లా అని ఎద్దేవా చేశారు ఈనెల 29న కందుకూరులో జరిగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా ప్రజలు భారీగా తరలిరావాలని నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. చంద్రబాబు పర్యటన సందర్భంగా నియోజవర్గంలోని ఎస్సీ నాయకులతో స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు.

**డిమాండ్**

### 26 పథకాలను పునరుద్ధరించాలి

దళితుల కోసం చంద్రబాబు అమలు చేసిన 26 పథకాలను జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నిలిపివేశారని ఇంటూరి నాగేశ్వరరావు గుర్తు చేశారు. తక్షణమే ఆ పథకాలను పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు.




LISTEN

దర్శి నియోజకవర్గం, దర్శి టౌన్ 13వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొని, వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలకు తెలియపరిచారు.

### వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించాలి

హనుమంతునిపాడు మండలం వీరరాంపురం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి రాబోయే ఎన్నికలలో టిడిపిని గెలిపించాలని కోరారు. అనంతరం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి పాంప్లెట్స్ పంచారు. వృద్ధుల పింఛన్లు తొలగించడం దారుణమని ప్రభుత్వంపై మండిపడ్డారు. కుంటిసాకులతో పింఛన్ల తొలగింపు సరికాదని, తక్షణమే పింఛన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుటూరి శ్రీనివాసులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రాయలసీమ

చైతన్యరథం
https://www.telugudesam.org/

రాష్ట్రంలో అన్ని వర్గాల వారూ ఇబ్బందులు పడుతున్నారు. ధరలు పెరిగి దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారు. అయినా ఈ ప్రభుత్వంలో కనీస స్పందన లేదు.

– ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ ప్రొద్దుటూరు ఇన్‌చార్జి



## సంక్షిప్తంగా..

నిరసన

### పెనుకొండలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా బుధవారం టీడీపీ నేతలు పెనుకొండ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. టీడీపీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి ఆధ్వర్యంలోని టీడీపీ నేతలు ఇంటింటికీ తిరిగి ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. ప్రభుత్వ అసమర్థ విధానాలతో కూడిన కరపత్రా లను పంచి వచ్చే ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయాలన్నారు.

ఆవేదన

### జగన్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బుధవారం కొనకనమిట్ల మండలంలోని ఎదురాళ్లపాడులో ఉన్న ఎస్సీ పాలెంలో మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కులాలకతీతంగా అందరూ ఏకమై జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.

ఆందోళన

### రైల్వే కోడూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..'

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని గద్దలరేవుపల్లి, జీపీ రాచపల్లి పంచాయతీల్లో టీడీపీ నేతలు పర్యటించారు. టీడీపీ రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ అసమర్థ విధానాలతో ముద్రించిన కరపత్రాలను పంచిపెట్టారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి.. కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరులోని 14వ వార్డులో పర్యటించిన టీడీపీ నాయకులు. అనంతరం 'ఇదేం ఖర్మ' పోస్టర్లను స్థానికులతో ఆవిష్కరిస్తున్న దృశ్యం

మండిపాటు

## కర్నూలు జిల్లాను దోచుకుతింటున్న వైసిపి ఎమ్మెల్యేలు

కర్నూలు జిల్లాలోని వైసిపి ఎమ్మెల్యేలు పోటీ పడి ప్రజలను దోచుకుతింటున్నారని, ఎంతో నమ్మకంతో 14మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలను గెలిపిస్తే అధికా రంలో ఉండి కూడా ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేయకుండా వెనుకబడిన జిల్లాగా కర్నూలును మార్చారని టీడీపీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి అన్నారు. కర్నూలులోని టీడీపీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాణ్యంలో ఇళ్ల పట్టాలు కూడా దోచుకున్నారని, స్థానిక ఎమ్మెల్యే చొరవతో హద్దూ అదుపు లేకుండా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

# హిందూపురంలోని ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే బాలకృష్ణ ఉచిత వైద్య సేవలు

**చిలమత్తూరు మండలం చేనేపల్లి నుంచి మొదలైన ఉచిత వైద్య శిబిరాలు**

నాగ సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకుని, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ-ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవని సేవలో భాగంగా బుధవారం హిందూపురంలోని చిలమత్తూరు మండలం చేనేపల్లిలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి, వారి జీవన విధానంలో మెరుగులు దిద్దాలనే సంకల్పంతో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామ న్నారు. ఇప్పటికే నందమూరి బాలకృష్ణ లక్షలాది రూపాయలు వెచ్చించి కరోనా సమయంలో నిరుపేదలకు ఉచితంగా మందులు అందించారని చెప్పారు. అలాగే, 'ఆరోగ్యమస్తు శుభమస్తు' అనే నినాదంతో హిందూపురం నియోజకవర్గ గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు అందించేందుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. గుండెకు సంబంధించిన వ్యాధులతో పాటు మిగిలిన వ్యాధులకు రక్త పరీక్షలు చేసి, ఉచితంగా మందులు ఇస్తున్నామని పేర్కొన్నారు. చిలమత్తూరులో మొదలైన ఈ కార్యక్రమం ప్రతి గ్రామంలోనూ కొనసాగుతుందన్నారు.

నేనున్నానని..

### విద్య, వైద్యంపై బాలకృష్ణ దృష్టి

హిందూపురంలో స్థాని కుల విద్య, వైద్యంపై బాలకృష్ణ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ఇందులో భాగంగానే భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్ర మాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తు న్నారని స్థానిక టీడీపీ నేతలు తెలిపారు.



LISTEN

ఇదేం ఖర్మ మన లో భాగంగా పుట్టపర్తిలోని జేకే పల్లిలో పర్యటించి పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి రఘునాథరెడ్డి

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/

కందుకూరులో పార్టీ అధినేత పాల్గొన్న సభలో విషాదం చోటుచేసుకోవడం విదారకరం మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

పులివెందులలో జరిగిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో నియోజకవర్గ టీడిపి ఇన్‌చార్జ్ బిటెక్ రవి పాల్గొని ప్రజా సమస్యలు వివరించారు.

ప్రజా వ్యతిరేకత

## వ్యతిరేక విధానాలపై ప్రజల్లోకి వెళదాం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనం పెన్షన్లు తీసివేయుటమేనని అందుకు నిరసనగా ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగ నాయకుడు మాదాల వెంకటేశ్వరరావు అన్నారు. పొన్నూరు పట్టణంలో బుధవారం స్థానిక తెదేపా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



నిరసన

## చంద్రన్న కానుక పంపిణికి భారీ ఏర్పాట్లు

జనవరి 1వ తేదీన చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీకి గుంటూరులో భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అమెరికాలోని ఉయ్యూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగనున్నది. చంద్రన్న సంక్రాంతి కానుకలు పేదలకు జనతా వస్త్రాలతో పాటు నిత్యావసర వస్తువుల కిట్‌ను సైతం అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 30 వేలమందికి కిట్‌లు పంపిణీ చేస్తారు.టిడిపి అధినేత చంద్రబాబు నూతన సంవత్సరంలో హాజరయ్యే మొదటి కార్యక్రమం ఇదే కావటం గమనార్హం. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గురువారం గుంటూరులో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమ నిర్వాహకుడు ఉయ్యూరు శ్రీనివాసరావు ఆ సమావేశానికి హాజరై చంద్రన్న సంక్రాంతి కానుక గురించి వివరించనున్నారు.

కరోనా డేంజర్ బెల్స్

# ఆందోళనవద్దు అప్రమత్తత చాలు

తాజా ఎపిలో రెండు కరోనా కేసులు

బహిరంగ ప్రదేశంలో మాస్క్ తప్పనిసరి

ఆంధ్రప్రదేశ్‌లో తాజాగా రెండు కరోనా కేసులు వెలుగుచూశాయి. వీటిలో ఒకటి విశాఖపట్టణంలో నమోదు కాగా, మరోటి చిత్తూరు జిల్లాలో వెలుగు చూసింది. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలానికి చెందిన ఓ వ్యక్తికి మొన్న కుప్పం పీహెచ్‌సీలో ర్యాపిడ్ టెస్ట్ నిర్వహించగా కరోనా సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో అదే రోజు రాత్రి ఆ వ్యక్తిని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. అక్కడి ఐడీహెచ్ వార్డులోని కొవిడ్ కేంద్రంలో చికిత్స అందిస్తున్నారు. నిన్న ఆయనకు ఆర్టీపీసీఆర్ టెస్టు నిర్వహించి నమూనాలు సేకరించారు. అయితే, బాధితుడు నిన్న మధ్యాహ్నం ఎవరికీ చెప్పకుండా ఆసుపత్రి నుంచి మాయమయ్యాడు.దీనిపై ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ సురేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. బాధితుడికి ర్యాపిడ్ టెస్టులో పాజిటివ్‌గా నిర్ధారణ అయినప్పటికీ అతడిలో ఎలాంటి లక్షణాలు లేవని (అసింప్టమాటిక్) తెలిపారు. దీంతో ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేసి శాంపిల్స్ తీసుకున్నామన్నారు. తన ఆరోగ్యం బాగానే ఉందని, తనకు ఎలాంటి సమస్యలు లేవని, తనను పంపేయాలంటూ బాధితుడు సిబ్బందితో ఉదయం నుంచి వాదనకు దిగుతున్నాడని, మధ్యాహ్న భోజన సమయంలో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడని తెలిపారు. మరోవైపు, విశాఖపట్టణంలోని రైల్వే న్యూ కాలనీకి చెందిన 42 ఏళ్ల వ్యక్తికి కూడా వైరస్ సోకినట్లు నిర్ధారణ అయింది. ఆయనలో లక్షణాలు కూడా ఉన్నాయి. జ్వరం, ఇతర లక్షణాలు కనిపించడంతో వైద్యుల సూచన మేరకు ఆయన కరోనా టెస్టు చేయించుకున్నాడు. అందులో అతడికి పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. దీంతో ఆయనను ఆరిలోవ హెల్త్ సిటీలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అతడికి ఎలాంటి ట్రావెల్ హిస్టరీ లేదని ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. అతడి నుంచి నమూనాలు సేకరించి జినోమ్ సీక్వెన్సింగ్ కోసం విజయవాడలోని ల్యాబ్‌కు పంపారు.

ప్రజాస్పందన

## 'ఇదేం ఖర్మ'కు విశేష స్పందన

ప్రకాశం జిల్లా కంభం మండలం చిన్న కంభం గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గిద్దలూరు టీడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు. వైసిపి ప్రభుత్వంలో పేదలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలకు వివరించారు. అన్ని వర్గాల వారికి ధైర్యం చెబుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఇంటింటికి తిరుగుతూ కరప్రతాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీడిపి నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుంది: అనిత

రాష్ట్రంలో అవినీతి పాలన కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. చంద్రబాబు ఆదేశాలు మేరకు 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలంలో రాజగోపాలపురం, కుమారపురం, కందిపూడి గ్రామాల్లో నిర్వహించారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయో జగన్‌ను గద్దె దింపి చంద్రన్న పాలనకు స్వాగతం పలుకుదామా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు అని తెలిపారు. చాలా మందికి ఇల్లు రాలేదని, అమ్మవడి, నవరత్నాలు పథకాలు అందలేదని ఆరోపించారు అని అన్నారు.



LISTEN

రాబోయే కాలంలో చంద్రన్న పాలన వస్తుంది. సైకో పాలన పోతోంది అని జోస్యం చెప్పారు వంగలపూడి అనిత.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1949



నేడు అలనాటి ప్రముఖ క్రికెటర్ సయ్యద్ కిర్మాని జన్మదినం. వికెట్ కీపర్‌గా రాణించారు. ఆయన కల్నల్ సికె నాయుడు అవార్డు గ్రహీత.

వసంతాల తెలుగుదేశం

చైతన్యరథం

గురువారం, 29 డిసెంబర్ 2022




ఎన్ టి రామారావు



నేషనల్ ఫ్రంట్ చైర్మన్ హెూదాలో టిడిపి వ్యవస్థాపకులు ఎన్ టీ రామారావు విపి సింగ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## సామాజికంగానూ వెనుకబాటే

జగన్ జమానాలో అన్ని వ్యవస్థల మాదిరిగానే సామాజిక అభివృద్ధి కూడా చిన్నాభిన్నమైపోయింది. దీనితో పాటు విద్య, వైద్య రంగాల్లోనూ ఏపీ బాగా వెనుకబడిపోయింది. ఈ విషయాల్లో రాష్ట్ర పరిస్థితి ఈశాన్య రాష్ట్రాల కంటే హీనంగా మారిందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ కాంపిటీటివ్‌నెస్ అధ్యయన నివేదిక సోషల్ ప్రోగ్రెస్ ఇండెక్స్ స్టేట్స్ అండ్ డిస్ట్రిక్ట్ ఆఫ ఇండియా వెలువరించిన ఈ నిజాలు ఏపీ పాలనలోని లొసుగుల బండారాన్ని వెలుగులోకి తెచ్చింది. అన్ని రంగాలలో రాష్ట్రం బ్రహ్మాండమైన ప్రగతిని సాధిస్తున్నదని భుజాలు ఎగరేసుకుంటూ చెబుతున్న వైసిపి నాయకులు ప్రస్తుతానికి ఆ వ్యాయామం కట్టిపెట్టి నిజాలను గ్రహించటానికి, అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తే బాగుంటుంది. పౌష్టికాహారం, ఆరోగ్యం, వైద్యం, విద్య నీరు, పారిశుధ్యం, గృహ వసతి, సమాచారం లభ్యత, పర్యావరణం, వ్యక్తిగత హక్కులు, స్వేచ్ఛ తదితర అంశాల్లో ఏ జిల్లాలు ఏ స్థాయిల్లో ఉన్నాయో ఆ నివేదిక స్పష్టం చేసింది. విద్య, ప్రాథమిక వైద్యాన్ని ఏపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నదంటున్న నివేదిక వ్యాఖ్యలు నూటికి నూరుపాళ్ళు నిజం. తాము సర్వే చేసిన మిగతా అంశాల్లోనూ ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉందన్న ఆ నివేదిక సారాంశాన్ని పరిశీలిస్తే రాష్ట్ర అభివృద్ధి గురించి వైసిపి పాలకులు చేస్తున్న ఉపన్యాసాలు నేతి బీరకాయ చందంగా భావించాలి. వ్యక్తిగత భద్రత, మానవ హక్కుల పరిరక్షణ విషయంలో ఏపీ ప్రభుత్వం పూర్తిగా ఉల్లంఘనకు పాల్పడుతుందని ఆ నివేదిక స్పష్టం చేసింది. కీలకమైన సామాజిక పురోగతిలో ఏపీ 23వ స్థానం దక్కింది.

## ఆర్టీసీ సిబ్బంది దైన్య స్థితి

ఆర్టీసీ సిబ్బంది పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టుగా తయారయింది. ప్రభుత్వంలో విలీనమయితే ఉద్యోగ భద్రతతో పాటు పాత పెన్షన్ వస్తుందని ఆశపడిన వారికి ఉన్న సౌకర్యాలు కూడా పోతున్నాయి అనే కంటే వైసీపీ సర్కారే ఒక్కొక్కటిగా తొలగిస్తోందనడం సబబేమో. సిపిఎస్ విషయంలో ప్రభుత్వం మడమ తిప్పేసింది. తర్వాత రివర్స్ పిఆర్సీతో ఇంకొక షాక్ ఇచ్చింది. వీటి నుంచి కోలుకోకముందే ముందే ఆర్టీసీ కార్మికుల వైద్యంలో, మందులు పంపిణీలో కోత విధించింది. ఇలా ఒక్కొక్క సౌకర్యాన్ని దశలవారీగా తొలగిస్తూ వస్తోన్నది. ఆఖరికి ఉద్యోగం నుంచి తీసేస్తే అప్పీలుకు వెళ్లే అవకాశం కూడా లేకుండా ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. ఇదేం ఖర్మ మనకు అంటూ ఆర్టీసీ కార్మికులు ఆవేదన చెందుతున్నారు.

# అభివృద్ధి అజెండాలో యువతకు భాగస్వామ్యం




శ్రీనివాస ప్రసాద్

రాజకీయ పార్టీలు సహజంగా ఒక అజెండాను రూపొందించుకొని దానిని ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోగా ప్రజల ముందుంచుతాయి. తెలుగుదేశం పార్టీ అందుకు భిన్నంగా మ్యానిఫెస్టో రూపకల్పనలో తొలిసారిగా ప్రజలను భాగస్వాములను చేస్తుంది. ప్రధానంగా యువతకు కావలసింది ఏమిటి? వారేమి కోరుకుంటున్నారు? అనే దిశగా అభిప్రాయాలు తెలుసుకునేందుకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమాయత్తం అయ్యారు. యువత అభిప్రాయాలు, ఆకాంక్షలు క్రోడీకరించి రాష్ట్ర అభివృద్ధి అజెండా తయారు చేయాలనేది లోకేష్ యోచనగా వుంది. యువత అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఏకంగా 4 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేయాలని నిర్ణయించారు. కుప్పం మొదలుకొని ఇచ్ఛాపురం వరకు 400 రోజుల పాటు జరుపనున్న పాదయాత్రకు 'యువగళం' అని పేరు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న యువత నేరుగా లోకేష్‌తో అనుసంధానం అవుతుంది. వారి ఆకాంక్షలు నెరవేర్చాల్సిన బాధ్యత లోకేష్‌పై వుంటుంది. నిరుద్యోగం, ఉపాధి వంటి అంశాలపై యువతకు లోకేష్ భరోసా కల్పించాల్సి ఉంది. దేశంలోనే అత్యధిక నిరోద్యోగిత రేటు కలిగిన రాష్ట్రంగా ఏపి గుర్తింపు పొందింది. రాష్ట్రంలో కోటి మందికి పైగా నిరుద్యోగులున్నట్లు అంచనా. నాలుగురోజుల కొకసారి ఒక నిరుద్యోగి ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోతున్న డ్రగ్స్ వినియోగం యువతను నిర్వీర్యం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో లోకేష్ పాదయాత్ర చేపట్టడం ఒకింత సాహసమే. యువత అంచనాలు అందుకోవటం అంత తేలికైన విషయం కాదు. మొదటి నుంచి క్లిష్టమైన సవాళ్ళను ఎంచుకొని వాటిని అధిగమించటం లోకేష్‌కు అలవాటుగా మారింది. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఏకంగా 400 రోజులు యువగళాన్ని వినిపించాలని లోకేష్ నిర్ణయించుకున్నారు.



WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసిపి ప్రభుత్వ హయాంలో హత్యలు, దాడులు తప్పితే అభివృద్ధి లేదు. మధ్య తరగతి కుటుంబికుల బతుకు భారంగా మారింది. నిబంధనల పేరుతో పెన్షన్ తొలగించడం దారుణం.

– పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే

## ఏమన్నారంటే



### పింఛను నయవంచన తగదు: నారా లోకేష్

అధికారంలోకి వచ్చిన వెంటనే వయోపరిమితి నిబంధనలతో సుమారు 18.75 లక్షల పెన్షన్లను రద్దు చేశారు. ఇప్పుడు మరోసారి పింఛన్ నయవంచనకి దిగడం మీకు న్యాయమా అని లోకేశ్ సిఎం జగన్‌కు లేఖ ద్వారా ప్రశ్నించారు. పెంచాల్సిన పింఛన్ సొమ్ము పెంచలేదు, ఏళ్లుగా వస్తున్న పింఛన్లనే రద్దు చేసేందుకు అడ్డగోలు నిబంధనలతో నోటీసులు ఇస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల మంది పింఛన్లను రద్దు చేయాలనుకోవడం చాలా అన్యాయమన్నారు. అవ్వాతాతల జీవితాలకు వెలుగునిచ్చే చిరుదీపాన్ని ఆర్పే ప్రయత్నం చేయొద్దు. దివ్యాంగులకు ఆసరాగా నిలిచిన పింఛనుని లాక్కోవద్దన్నారు.



### మారణాయుధాల అక్రమ రవాణాలో వైసిపి నేతలు: కాల్వ

మారణాయుధాల అక్రమ రవాణాలో వైసిపి నాయకులు ఉన్నట్టు కథనాలు వస్తున్నాయని మాజీ మంత్రి టిడిపి నాయకులు కాల్వ శ్రీనివాసులు అన్నారు. రాష్ట్రంలో వైసిపి విచ్చలవిడిగా నేరాలు - ఘోరాలు సాగిస్తున్నారన్నారు. అంతేకాకుండా యథేచ్ఛగా కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని విమర్శించారు. మారణాయుధాల అక్రమ రవాణా ఘటనలో మరింత లోతుగా దర్యాప్తు జరపాలని టిడిపి డిమాండ్ చేస్తుందన్నారు. అంతేకాకుండా అధికారాన్ని అడ్డు పెట్టుకోని ఎన్నో నేరాలు ఘోరాలు చేస్తున్న వైసిపిని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు. కేసును నిష్పాక్షపాతంగా దర్యాప్తు చేయాలన్నారు.



### వైసిపి ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారు: గౌరు వెంకటరెడ్డి

కర్నూలు జిల్లాలో వైసీపీ ఎమ్మెల్యేలు పోటీ పడి దోచుకుంటున్నారని నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి అన్నారు. ప్రజలు 14 ఎమ్మెల్యేలను 2 ఎంపిలను గెలిపిస్తే అధికారంలో ఉండి ఏ ఒక్క అభివృద్ధి చేయకుండా రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాగా కర్నూలుకు పేరు తీసుకోచ్చారని మండిపడ్డారు. పాణ్యం నియోజకవర్గంలో ప్రజలకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళ పట్టాలు కూడా దోచుకుంటున్నారని. అడ్డు అదుపు లేకుండా ప్రవర్తిస్తున్నారన్నారు. జగన్ పాలనలో కేంద్రంలో మన రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా, వెనుకబడిన రాష్ట్రంగా పేరు తెచ్చారన్నారు. ప్రశ్నించే వారిపై దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు.



### ఏ హామీ నెరవేర్చారని నర్సీపట్నం వస్తున్నారు జగన్: అయ్యన్న

ఎన్నికల హామీల్లో ఏ హామీ నెరవేర్చారని సిఎం హోదాలో నర్సీపట్నం జగన్ వస్తున్నారని అయ్యన్నపాత్రుడు అన్నారు. ఇచ్చిన హామీ నెరవేర్చలేకపోతే ఇంటికి వెళ్లిపోవాలి అని 2019లో చెప్పిన మీరే హామీలు ఏమి నెరవేర్చకుండా సిఎం హెూదాలో ఎందుకు వస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన ఒక్క హామీ అయిన నెరవేర్చారా అని ప్రశ్నించారు. కరెంట్ లీడింగ్ చేసేవారిని జగన్ మోసం చేశారన్నారు. అధికారంలోకి వస్తే ఉద్యోగాలు ఇస్తానని చెప్పి మాట తప్పారన్నారు. ఇవన్నీ చెప్పకుందామంటే రోడ్డు చుట్టూ పరదాలు, అడుగడుగునా పోలీసులు ఎలా అని ప్రశ్నించారు.

## ఆవిష్కరణ



LISTEN

'యువగళం' పేరిట 2023, నారా లోకేష్ ప్రారంభిస్తున్న పాదయాత్ర కోసం రుపొందించిన లోగో



LISTEN

'యువగళం' పేరిట 2023, జనవరి 27 నుండి నారా లోకేష్ ప్రారంభిస్తున్న పాదయాత్ర లోగోను, జెండాను అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు.

# బ్లాక్ మార్కెట్‌కు రేషన్ బియ్యం

## కార్డుదారుల్లో ఆందోళన

### ఆవేదన



పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పక్కదారిపడు తున్నాయి. అక్రమార్కులకు కాసులు కురిపిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ దందా యథేచ్ఛగా కొనసా గుతోందన్న విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. రాష్ట్రంలోని గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా రేషన్ డీలర్లే లబ్ధిదారులకు కేజీకి ఎనిమిదో, పదో ఇచ్చి బియ్యాన్ని హస్తగతం చేసుకుంటున్నారు. పేదల నుంచి సేకరిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని దళారులు రైసు మిల్లులకు, పౌల్ట్రి వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఈ అక్రమ దందా నిత్యకృత్యంగా మారింది. మరో వైపు ప్రభుత్వమే రేషన్ బియ్యాన్ని అమ్ముకుంటుందని బహిరంగ రహస్యం. అంతేకాకుండా కేంద్రం ఇచ్చే ఉచిత బియ్యాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు ఇవ్వకుండా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తుందని ప్రజల అభిప్రాయం. కొన్నిచోట్ల రెండో విడత ఇచ్చే బియ్యం ఇవ్వడం లేదని కార్డుదారులు వాపోతున్నారు. స్థానిక నేతల అండదండలతో రేషన్ బియ్యమే కాకుండా రేషన్ అందించే వాహనాలను సైతం తమ సొంత పనులకు వినియోగించుకుంటున్నారు. ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారు. కార్డుదారులు 'ఇదేం ఖర్మ' అని అనుకుంటున్నారు.



# యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/

చదివింది సులభంగా గుర్తుకు రావాలంటే పదే పదే రాయాలి. చదివింది చేతితో రాసినపుడు త్వరగా రీకాల్ అవుతుంది. క్లాస్ అయిపోయిన తరువాత నోట్స్‌ను నీట్‌గా రాసుకోవడం వల్ల కూడా ఫలితం ఉంటుంది.



సలహాలు-సూచనలు

## అలా చేస్తే నలుగురిలో నవ్వులపాలు కాక తప్పదు మరి

డ్రెస్సింగ్ విషయంలో మీరు వేసుకొనే దుస్తులు ఎంపిక చేసుకోవడం మాత్రమే ముఖ్యం కాదు. మీ చుట్టూ ఉండేవారికి నచ్చేలా కూడా డ్రెస్సులను ఎంపిక చేసుకోవాలి. అది మీలో నమ్మకాన్ని పెంచుతుంది. కొన్ని ఫ్యాషన్ టిప్స్ అనుసరించాలి. కరెక్ట్‌గా ఫిట్ అయ్యే దుస్తులను ఎంపిక చేసుకోవాలి. దుస్తులు మెయింటైన్ చేయాలి. అలాగే కొంత మంది వారి శరీర లేదా ముఖ ఆకృతికి సూట్ అవ్వకపోయినా ఫ్యాషన్ అంటూ మోడ్రన్ దుస్తులు ధరించడం వల్ల నలుగురిలో నవ్వుల పాలు కాకతప్పదు. కాబట్టి, సాధ్యమైనంత వరకూ సింప్లిసిటీకి ప్రిఫరెన్స్ ఇవ్వండి. మీకు ఎంత ఫేవరెట్ దుస్తులైనా పాతబడిన తర్వాత వాటిని ధరించడం సరికాదు. మీకు ఎటువంటి కాంబినేషన్ దుస్తులు నప్పుతాయో గుర్తించి, వాటినో ఎంచుకోవాలి.

## లుక్‌తో పాటే చలి నుంచి రక్షణ

ఎప్పుడూ వాడే స్వెటర్లను వాడాలంటే ఎవరికైనా బోరే. అందుకే రకరకాల స్వెటర్లు మార్కెట్లోకి వస్తున్నాయి. అబ్బాయిలకైతే రాజకీయనాయకులు వేసుకునే కోట్ మోడల్ స్వెటర్లు ఇప్పుడు ట్రెండ్. అలాగే చిన్న పిల్లలకు మిక్కీమౌస్, టామ్ అండ్ జెర్రీ లాంటి షేప్స్‌లో స్వెటర్లు వస్తున్నాయి. వాటిని వేసుకోవడానికి పిల్లలు కూడా ఉత్సాహం చూపుతారు. చలికాలంలో స్వెటర్లతో పాటే గ్లౌవ్స్ కూడా ఇంపార్టెంటే. అవి కలర్‌ఫుల్‌గా, స్వెటర్‌తో పాటు మ్యాచ్ అయ్యేలా చూసుకోండి. వింటర్‌లో ఉలెన్ హ్యాట్స్‌కు భలే ఆదరణ ఉంటుంది. మంకీ క్యాప్స్ ఎప్పటి నుంచో ఉన్నప్పటికీ వాటిలో కొత్త ప్యాట్రన్లు వచ్చాయి తప్ప వాటి డిజైన్‌లో ఏ మార్పూ రాలేదు. చెవులను కూడా కప్పేవిధంగా ఉండే బీనీ హ్యాట్స్‌కు మంచి క్రేజ్ ఉంటుంది. ఊలుతో అల్లినవే కాకుండా ఫర్, ఫెల్ట్ ఫ్యాబ్రిక్‌తో డిజైన్ చేసిన హ్యాట్స్ దొరుకుతున్నాయి. చుంకీ న్యూస్ బోయ్, ఫ్లీస్, ఊల ఫెడోరా, స్లౌచీ నిట్ బెరెట్‌లు వింటర్‌లో ఆదరణ ఉన్న మరికొన్ని హ్యాట్స్.



# చదువు

ఏపీలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను మార్చి 15 నుంచి నిర్వహించనున్నట్లు ఇంటర్ విద్యామండలి కార్యదర్శి శేషగిరిబాబు ప్రకటించారు.



## ఫిట్‌నెస్, పరీక్షలపై ఫోకస్ పెట్టాలి

పోలీసు ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే మహిళలు ప్రిపరేషన్‌పై కఠిన సాధన చేయాలి. అలాగే తల్లిదండ్రుల నుంచి మంచి సపోర్టు ఉండాలి. ఇది వారిలో అత్యంత ఆత్మవిశ్వాసం పొందేందుకు మార్గం అవుతుంది. ఏదో అప్లయ్ చేశామా, ఉన్నామా అన్నట్లు కాకుండా ఉద్యోగ సాధనకు సీరియస్‌నెస్ ఉండాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఓ అమ్మాయి నిజంగా పోలీసు కావాలని బలంగా అనుకుంటే ఈజీగా వచ్చే అవకాశం ఉంది. పరీక్షలకు సమయం తక్కువగా ఉంది. కాబట్టి అభ్యర్థులు సబ్జెక్టుల వారీగా ప్రాధాన్యం ఇవ్వాలి. ఫిజికల్ ఫిటినెస్‌తో పాటు పరీక్షలపై ఫోకస్ పెట్టాలి. ఇక సొంత ప్రిపరేషనే కాకుండా కోచింగ్‌కు వెళ్లటం కూడా ముఖ్యమే. తక్కువ సమయం ఉన్నందున్న త్వరగా పట్టు సాధించాలంటే కోచింగ్ వెళ్లటమే మంచిదే.

హెల్ప్ డెస్క్

## కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు గుడ్‌న్యూస్

కానిస్టేబుల్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు పోలీసు శాఖ గడువు పొడిగించింది. వయో పరిమితి రెండేళ్లు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో దరఖాస్తు చేసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు (ఏపీఎసఎల్‌పీఆర్‌బీ) వారం పాటు పొడిగించింది. జనవరి 7 వరకూ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్ ఇన్స్‌పెక్టర్ పోస్టులకు జనవరి 1 వరకు గడువు ఇచ్చింది. కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రాథమిక రాత పరీక్ష తేదీ (జనవరి 22)లో ఎలాంటి మార్పులేదని బోర్డు తెలిపింది. ఎస్ఐ పోస్టులకు ప్రాథమిక రాత పరీక్ష ఫిబ్రవరి 19న ఉంటుందని స్పష్టం చేసింది. నాలుగేళ్ల తర్వాత పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ రావడటంతో అభ్యర్థులు పెద్దఎత్తున పోటీ పడుతున్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

న్యాయవ్యవస్థకు, ప్రభుత్వానికి మధ్య ఎలాంటి ఉద్రిక్తతలు లేవు. న్యాయస్థానాల నుంచి అధికారాలు లాక్కునే ప్రయత్నం కేంద్రం చేయడం లేదు. ప్రచారాలన్నీ అవాస్తవం.

-కిరణ్ రిజిజు, కేంద్ర న్యాయశాఖ మంత్రి





# గాంధీ కుటుంబం అత్యంత అవినీతిమయం: గౌరవ్ భాటియా

భారత రాజకీయాల్లో గాంధీ కుటుంబం 'అత్యంత అవినీతి' అని బీజేపీ నేత గౌరవ్ భాటియా అన్నారు. తనపై మనీలాండరింగ్ దర్యాప్తును రద్దు చేయాలంటూ రాబర్ట్ వాద్రా చేసిన విజ్ఞప్తిని రాజస్థాన్ హైకోర్టు తిరస్కరించడాన్ని ఉటంకిస్తూ గాంధీ కుటుంబాన్ని బీజేపీ మంగళవారం "కత్తర్ పాపి పరివార్"గా అభివర్ణించింది. గాంధీ కుటుంబం అత్యంత అవినీతి పరులు అని బీజేపీ పేర్కొంది. హర్యానా, రాజస్థాన్‌ల్లో తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాహుల్ సోదరి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీని వివాహం చేసుకున్న వాద్రాపై అవినీతి, మనీలాండరింగ్ ఆరోపణలపై ఇకనైనా రాహుల్ గాంధీ, సోనియా గాంధీ మౌనం వీడాలని భాటియా అన్నారు. బికనీర్‌లో వాద్రా, ఆయన తల్లికి సంబంధమున్న కంపెనీ (స్కైలైట్ హాస్పిటాలిటీ) అక్రమ మార్గాల ద్వారా భూమిని కొనుగోలు చేయడంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను రాజస్థాన్ హైకోర్టు గతవారం తిరస్కరించింది. వాద్రాపై మాంత్రిక వేటకు సంబంధించిన కాంగ్రెస్ వాదనను కూడా ఆయన తోసిపుచ్చారు. నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్‌లకు వ్యతిరేకంగా ఎదుర్కొంటున్న కేసును ఆయన నర్మగర్భంగా ప్రస్తావించారు. రాజస్థాన్‌లో వాద్రాపై కేసు వివరాలను భాటియా ఉదహరిస్తూ, 2008-13లో అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం భూమిని సేకరించి, లేని వ్యక్తులకు కేటాయించిందని అన్నారు.

ఆందోళన

## ఉత్తరాఖండ్ ఉత్తర కాశీలో భూకంపం

ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో బుధవారం తెల్లవారుజామున 3.1 తీవ్రతతో భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. ఈ భూకంపం తెల్లవారుజామున 2:19 గంటలకు సంభవించింది. దాని లోతు భూమికి 5 కిలోమీటర్ల దిగువన ఉన్నట్లు నమోదైంది. ఎలాంటి ప్రాణనష్టం, పెద్ద ఆస్తి నష్టం జరగలేదు.



ఆలోచనలో

## మద్యపాన నిషేధంపై నితీష్ వెనక్కి?

బీహార్‌లో కల్తీ మద్యం దుర్ఘటన నేపథ్యంలో మద్యపాన నిషేధ విధానాన్ని వెనక్కి తీసుకుంటే మంచిదని రాష్ట్ర అధికారి ఒకరు అన్నారు. మద్య నిషేధం కొనసాగించాలని మహిళలు కోరుతున్నారు. నిరసనలు ఉన్నప్పటికీ మద్యం అమ్మకాలతో రాష్ట్రాల ఆదాయం మొత్తం ఆదాయంలో 15-20 శాతం ఉంటుందన్నారు.



కిడ్నాప్

## ఇసుక మాఫియా చేతిలో ఇన్‌స్పెక్టర్

బీహార్‌లోని భాగల్‌పూర్ జిల్లాలో రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న ఇసుక మాఫియా ముఠా మైనింగ్ ఇన్‌స్పెక్టర్‌ను బందీగా ఉంచింది. కజ్రౌలీ ప్రాంతంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ముఠాను మైనింగ్ ఇన్‌స్పెక్టర్ మహర్షి ముని ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. రాడ్లు, ఇతర ఆయుధాలతో వంద మందికి పైగా ఆయనను చుట్టుముట్టి బంధించారు.

అప్రమత్తం

## భద్రతా దళాల ఎదురు కాల్పుల్లో ముగ్గురు టెర్రరిస్టులు మృతి



జమ్మూలోని పంజ్‌తీర్థి-సిధ్ర రహదారిపై బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పుల్లో గ్రెనేడ్ పేలుడు జరగడంతో అదనపు బలగాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ముఖేష్ సింగ్ మాట్లాడుతూ, ఒక ట్రక్కు అసాధారణ కదలికను గమనించి, దానిని అనుసరించామని, జమ్మూలోని సిధ్రా వద్ద ట్రక్కును ఆపి డ్రైవర్ పరారయ్యాడని తెలిపారు. ట్రక్కును సోదా చేసినప్పుడు అందులో ఉగ్రవాదులు దాక్కున్నట్లు గుర్తించామని సింగ్ చెప్పారు. ఉగ్రవాదులు బలగాలపై కాల్పులు జరిపారని, ప్రతీకార కాల్పులు జరిగాయని చెప్పారు.

విషాదం

## అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబంలో 5గురు ఆహుతి

మౌ జిల్లాలోని షాపూర్ గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు మృతి చెందినట్లు సీనియర్ అధికారి ఒకరు బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి ఇంట్లో ఉంచిన స్టవ్‌లో మంటలు చెలరేగడంతో ఆ కుటుంబంలోని ఐదుగురు మృతి చెందారని జిల్లా మేజిస్ట్రేట్ అరుణ్ కుమార్ తెలిపారు. మృతుల మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించామని, ఒక్కొక్కరికి 4 లక్షల చొప్పున పరిహారం అందజేస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రజల ప్రాణాలను రక్షించేందుకు సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలి. కరోనా వ్యాప్తి చెందకుండా హెల్త్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలి. కిక్కిరిసిపోయిన శవాలతో హృదయవిదారకంగా ఉంది.

- జిన్‌పింగ్, చైనా అధ్యక్షుడు





LISTEN

2017 నుంచి దాదాపు 800,000 మంది బంగ్లాదేశ్‌కు పారిపోయారు. వేలాది మంది ఆగ్నేయాసియా అంతటా మరింత దూరంలో ఉన్న గమ్యస్థానాలకు పారిపోయారు.

# రోహింగ్యాల రోదన వినండి

## ప్రపంచ దేశాలకు ఐక్యరాజ్యసమితి వినతి

ఇండోనేషియాలోని అచే ప్రావిన్స్‌లోని పిడీలో రోహింగ్యా ప్రజలు ఉపయోగించే చెక్క పడవను గ్రామస్తులు చూశారు. సోమవారం ఇండోనేషియాలో దాదాపు 200 మందితో కూడిన పడవ ఒడ్డుకు చేరిన తర్వాత రోహింగ్యా శరణార్థులకు అత్యవసర వైద్య చికిత్స అందించామని, ఇటీవలి నెలల్లో ఇది నాలుగో ల్యాండింగ్ అని అధికారులు తెలిపారు. మయన్మార్‌లో హింసను భరించలేక కనీసం 20 మంది మరణించినట్లు, వందలాది మంది హిందూ మహాసముద్రంలో వారాల తర్వాత ఇండోనేషియాలో ల్యాండ్ అయినందున సముద్రంలో చిక్కుకుపోయిన రోహింగ్యాలకు సహాయం చేయాలని ఐక్యరాజ్యసమితి శరణార్థుల సంస్థ అన్ని దేశాలను కోరింది. గత ఆరు వారాల్లో దాదాపు 500 మంది రోహింగ్యాలు ఇండోనేషియాకు చేరుకున్నారు. సహాయం కోసం తాము ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఏ దేశమూ పట్టించుకోలేదని రోహింగ్యాలు తెలిపారు. రోహింగ్యాలు బంగ్లాదేశ్‌లోని శరణార్థి శిబిరాల్లోని నిరాశాజనక పరిస్థితుల నుంచి పారిపోతున్న వారి సంఖ్య పెరుగుతోందని ఐరాస తెలిపింది. హక్కుల సంఘాల ప్రకారం, 180 మందితో ప్రయాణిస్తున్న ఒక పడవ డిసెంబర్ ప్రారంభంలో మునిగిపోయిందని భావిస్తున్నారు. బంగ్లాదేశ్ సరిహద్దులో ఉన్న మయన్మార్‌లో రోహింగ్యాలు దాలాకాలంగా హింసకు? గురవుతున్నారు. అనేక సంవత్సరాలుగా థాయిలాండ్, బంగ్లాదేశ్ వంటి పొరుగు రాష్ట్రాలకు, నవంబర్-ఏప్రిల్ మధ్య సముద్రాలు ప్రశాంతంగా ఉన్నప్పుడు ముస్లింలు అధికంగా ఉండే మలేషియా, ఇండోనేషియాలకు పారిపోతున్నారు. బంగ్లాదేశ్‌లో దాదాపు మిలియన్ మంది రద్దీగా ఉన్న పరిస్థితుల్లో నివసిస్తున్నారు. మయన్మార్ సైన్యం 2017లో జరిగిన ఘోరమైన అణిచివేత నుంచి పారిపోయిన వందల వేల మందితో ఇతర దేశాల్లో తలదాచుకుంటున్నారు.

### ఇమ్రాన్‌పై హత్యాయత్నంలో ముందస్తు కుట్ర

గత నవంబర్ మూడున లాంగ్ మార్చ్‌లో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌పై హత్యాయత్నం 'ముందస్తు ప్రణాళికతో చేసిన కుట్ర'గా దర్యాప్తు సంస్థ అభిప్రాయపడింది. పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ (పిటిఐ) ఛైర్మన్ ఇమ్రాన్ వజీరాబాద్‌లో కంటైనర్‌లో అమర్చిన ట్రక్కుపై నిలబడి ఉండగా ఆయన, ఇతరులపై ఇద్దరు ముష్కరులు కాల్పులు జరపడంతో కుడి కాలికి బుల్లెట్ గాయాలయ్యాయి.

### ఆఫ్ఘాన్‌లో అవినీతికి అమెరికా ప్రోత్సాహం

అఫ్ఘాన్ మాజీ అధ్యక్షుడు హమీద్ కర్జాయ్ తాను అధికారంలో ఉన్నప్పుడు దేశంలో జరిగిన అవినీతికి బాధ్యత వహిస్తానే, అందులో అమెరికా ప్రమేయం ఉందని ఆరోపించారు. సేవల పంపిణీలో అవినీతి, లంచాలకు తాను పూర్తి బాధ్యత వహిస్తానని, కానీ పెద్ద కాంట్రాక్టులు, పెద్ద అవినీతి, వందల మిలియన్ల డాలర్లు లేదా మిలియన్ల డాలర్లలో, స్పష్టంగా అమెరికాదే బాధ్యతని కర్జాయ్ చెప్పారని వాషింగ్టన్ పోస్ట్ తెలిపింది.



చైనా నుంచి ముప్పు నేపథ్యంలో 2024 నుంచి నిర్బంధ సైనిక సేవలను ఏడాది పొడిగిస్తునట్లు తైవాన్ అధ్యక్షుడు సాయ్ ఇంగ్-వెన్ ప్రకటించారు. ఇంతవరకు ఈ నిర్బంధ సేవలు నాలుగు నెలలు మాత్రమే ఉండేవి. గత మూడేళ్లుగా తైవాన్ ద్వీపం సమీపంలో నిత్యం చైనా సైనిక, వైమానిక విన్యాసాలు, కార్యకలాపాలు అధికంగా ఉంటున్నాయి.

నిషేధం

### హౌస్ పరికరాల నుంచి టిక్‌టాక్ నిషేధం

అనేక భద్రతా ప్రాధాన్యాంశాల్లో భాగంగా ప్రజాప్రతినిధుల సభ వినియోగించే అన్ని మొబైల్ పరికరాల నుంచి టిక్‌టాక్‌ను అమెరికా నిషేధించింది. ప్రతినిధుల సభ సిబ్బంది ఇకనుంచి తమ మొబైల్స్‌లోను, ఇతర పరికరాల్లోను టిక్‌టాక్‌ను డౌన్‌లోడ్ చేయకూడదు.




సతమతం

### పరిమితి ధరకు చమురు ఉండదు: మాస్కో

ఉక్రెయిన్ యుద్ధం పుణ్యమా అని ఇప్పటికే ప్రపంచదేశాల్లో చమురు, ఆహార సమ్యలతో సతమతమవుతుండగా రష్యా తన పట్టును మరింత బిగిస్తోంది. ఒకవైపు శాంతికి సిద్ధమంటూనే మరోవైపు ఉక్రెయినుకు మద్దతు పలుకుతున్న అమెరికా వైఖరిని దుయ్యబడుతోంది.ఈ నేపథ్యంలో పాశ్చాత్య దేశాలు ప్రకటించిన పరిమితి ధరకు వచ్చే ఫిబ్రవరి నుంచి చమురు ఎగుమతి చేసే ప్రసక్తే లేదని విస్పష్టంగా రష్యా ప్రకటించింది.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

"ఇండస్ట్రీలో నేను ఏ హీరోతోనైనా మల్టీస్టారర్ చిత్రంలో నటించేందుకు సిద్ధం. సంక్రాంతికి మా సినిమా, బాలకృష్ణ వీరసింహారెడ్డి రిలీజ్ అవుతున్నాయి. ఈ రెండు చిత్రాలు మంచి విజయాలు సాధించాలి"

– చిరంజీవి





31

అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న తునివి సినిమా ట్రైలర్ డిసెంబర్ 31న రిలీజ్ కానుంది.



## చాలెంజింగ్ రోల్‌లో నటిస్తున్న అనుష్కశెట్టి

చాలెంజింగ్ రోల్స్ చేయడం అందాల తార అనుష్కకు అలవాటే. 'అరుంధతి', 'వేదం', సైజ్ జీరో వంటి ఎన్నో చిత్రాల్లో ఆమె సాహసోపేతమైన క్యారెక్టర్స్ ఎంచుకుంది. ప్రస్తుతం అనుష్క తన 48వ చిత్రంలో నటిస్తున్నది. సరోగసీ అంశం చుట్టూ ఈ చిత్ర కథ ప్రధానంగా ఉంటుందని సమాచారం. యూవీ క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాకు మహేష్ బాబు దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ పొలిశెట్టి హీరోగా కనిపించనున్నారు. ఈ చిత్రంలో అనుష్క అన్విత రవళి శెట్టి అనే మధ్య వయస్కురాలైన చెఫ్ పాత్రను పోషిస్తున్నది. ఈ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతుంది. ఈ సినిమా తర్వాత అనుష్క మరికొన్ని క్రేజీ ప్రాజెక్ట్స్ లైనప్ చేసుకుంటున్నట్లు సమాచారం.



## మహాప్రస్థానంలో ముగిసిన చలపతిరావు అంత్యక్రియలు

సీనియర్ నటుడు చలపతిరావు అంత్యక్రియలు పూర్తయ్యాయి. జూబ్లీ హిల్స్‌లోని మహాప్రస్థానంలో చలపతిరావు దహన సంస్కారాలు జరిగాయి. ఈ నెల 24న చలపతిరావు మరణించగా, ఆయన కుమార్తెలు విదేశాల్లో ఉండటంతో అంత్యక్రియలను ఇప్పటివరకు నిర్వహించలేదు. దాంతో చలపతిరావు భౌతికకాయాన్ని మూడురోజులు ఫ్రీజర్‌లో పెట్టారు. మంగళవారం చలపతిరావు కుమార్తెలు హైదరాబాద్‌కు చేరుకోవడంతో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చలపతిరావు ఆదివారం తెల్లవారుజామున మరణించాడు.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య తొలి టీ20 మ్యాచ్ జనవరి 3న జరగనుంది.



## ధోనీ కుమార్తె జీవాకు అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చిన లియోనెల్ మెస్సి

ధోనీ కుమార్తె జీవా ధోనీకి లియోనెల్ మెస్సి అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. మెస్సి సంతకం చేసిన అర్జెంటీనా జెర్సీని బహుమతిగా అందించారు. మెస్సి జీవాకి 'జీవా కోసం' అనే సందేశంతో సంతకం చేసిన షర్ట్‌ను పంపారు. జెర్సీని ధరించిన జీవా తెగ సంబరపడిపోతోంది. ఆ షర్ట్‌ను ధరించి ఫొటోలకు ఫోజులిస్తూ మురిసిపోయింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను ధోనీ సతీమణి సాక్షి ధోనీ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. 'లైక్ ఫాదర్, లైక్ డాటర్' అంటూ సరదాగా క్యాప్షన్ ఇచ్చారు.

### రేపటి మ్యాచ్‌లు

ఆస్ట్రేలియా x సౌతాఫ్రికా
(2వ టెస్ట్ మ్యాచ్ - ఉ.7.20 నుంచి)

## శ్రీలంకతో సిరీస్‌లకు జట్ల ఎంపిక హర్దిక్ పాండ్యాకు టీ20 పగ్గాలు



జనవరి తొలి వారంలో శ్రీలంకతో జరిగే టీ20 సిరీస్‌కు భారత కెప్టెన్‌గా హర్దిక్ పాండ్య ఎంపికయ్యాడు. ఇప్పటి వరకు తాత్కాలిక కెప్టెన్‌గా ఉన్న పాండ్య పూర్తిస్థాయిలో టీ20 జట్టు పగ్గాలు అందుకున్నాడు. శ్రీలంకతో సొంతగడ్డపై వచ్చే నెల 3 నుంచి 15 వరకు జరిగే మూడు టీ20లు, మూడు వన్డేల సిరీస్‌ల కోసం భారత జట్లను సెలక్టర్లు ఎంపిక చేశారు. వైస్ కెప్టెన్‌గా సూర్యకుమార్ భర్తీ చేయనున్నాడు. లంకతో సిరీస్‌కు రోహిత్‌తో పాటు కోహ్లి, కేఎల్ రాహుల్ దూరంగా ఉండబోతున్నారు. గాయం నుంచి రోహిత్ కోలుకుంటుండగా విశ్రాంతి కోరినట్లు తెలుస్తోంది. టెస్టు ఓపెనర్ శుభ్‌మన్ టీ20 జట్టులో చోటు సంపాదించడం విశేషం. ఇంతకుముందే జట్టులోకి ఎంపికైనా తుది జట్టులో ఆడే అవకాశంరాని త్రిపాఠికి మరో అవకాశం వచ్చింది. పేసర్లు శివమ్ మావి, ముకేశ్ కుమార్ తొలిసారి భారత టీ20 జట్టులోకి ఎంపికయ్యారు. గాయం నుంచి కోలుకోకపోవడంతో బుమ్రా పేరును ఈ సిరీస్‌లకు పరిగణనలోకి తీసుకోలేదు. వరుస వైఫల్యాలు చవిచూస్తున్న పంత్‌కు వన్డే, టీ20 జట్లు రెండింట్లోనూ చోటు దక్కలేదు. ఫామ్‌లో ఉన్న శ్రేయస్ అయ్యర్ వన్డే జట్టుకు మాత్రమే ఎంపికయ్యాడు.

**శ్రీలంకతో సిరీస్‌కు భారత వన్డే జట్టు:** రోహిత్ (కెప్టెన్), హర్దిక్, కోహ్లి, సూర్యకుమార్, శ్రేయస్, రాహుల్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), సుందర్, చాహల్, కుల్‌దీప్, అక్షర్ పటేల్, షమి, సిరాజ్, ఉమ్రాన్ మాలిక్, అర్ష్‌దీప్.

**టీ20 జట్టు:** హర్దిక్ (కెప్టెన్), సూర్యకుమార్, ఇషాన్, రుతురాజ్, శుభ్‌మన్, దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠి, సంజు శాంసన్, సుందర్, చాహల్, అక్షర్, అర్ష్‌దీప్, హర్షల్, ఉమ్రాన్, శివమ్ మావి, ముకేశ్ కుమార్.

చైతన్యరథం

లోకేష్ పాదయాత్రలో ప్రజలే జగన్ దోపిడీని బహిర్గత పరుస్తారు. పాదయాత్ర 4వేల కిలోమీటర్లకే పరిమితం అవుతుందని అనుకోవటం లేదు. ప్రజల స్పందన నానాటికీ పెరుగుతుంది కాబట్టి ఎంతకాలమైనా సాగవచ్చు.

-నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, జాతీయ ప్రధానకార్యదర్శి



40 వసంతాల తెలుగుదేశం

# లోకేష్ పాదయాత్ర యువతకు వెలుగు రేఖ

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న పాదయాత్ర 'యువగళం' పోస్టర్లు, ప్రచారచిత్రాలు, జెండాలను మంగళగిరి పార్టీ ప్రధాన కార్యాలయంలో టిడిపి నాయకులు బుధవారం ఆవిష్కరించారు. లోకేష్‌తో పాటు పాదయాత్రలో పాల్గొనాలనుకునే వారు 9686296862 నంబర్‌కి మిస్డ్ కాల్ లేదా YUVAGALAM.COM వెబ్‌సైట్‌లో రిజిష్టర్ చెసుకోవాలని సూచించారు. లోకేష్ పాదయాత్ర విభిన్నంగా, హుందాగా ఉంటుందని అన్నారు. ప్రజలతో మమేకం కావడానికి ఆయన సుధీర్ఘ యాత్ర చేపట్టారని నేతలు స్పష్టం చేశారు. ప్రజల కోసం ప్రజలగొంతుకై లోకేష్ గర్జించబోతున్నట్లు నాయకులు తెలిపారు. ఈ పాదయాత్ర యువతకు వెలుగు రేఖ మాదిరిగా ఉంటుందన్నారు. ఈ యాత్రను విజయవంతం చేయాలని కోరారు.






## ప్రజాస్వామ్య రక్షణ కోసం కలసి నడుద్దాం: అచ్చెన్న

ఏ దేశంలో అయినా, ప్రాంతంలో అయినా అభివృద్ధి జరగాలంటే, స్థానిక మానవవనరుల సద్వినియోగంతోనే సాధ్యమని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మానవవనరుల్లో యువత శక్తిసామర్థ్యాలు, మేథాసంపత్తితో అద్భుతఫలితాలు సాధించవచ్చని విజయసాధకుల్లో యువతదే అగ్రస్థానమని ఆయన అన్నారు. సిఎం జగన్ 3ఏళ్ల7నెలల పాలన అన్నివర్గాలకు నిరాశ, బాధ, మనస్తాపం, అంతులేని వేదనే మిగిల్చిందని అన్నారు. ప్రభుత్వ విధ్వంసకర నిర్ణయాలతో రాష్ట్రంలోని పరిశ్రమలు తరలిపోయాయని వెల్లడించారు. 2014లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక దేశ విదేశాలు తిరిగి రాష్ట్రానికి పరిశ్రమల్ని ఆహ్వానించారు. 2014-19 మధ్యన 17లక్షల కోట్ల పెట్టుబడులకు పారిశ్రామిక ఒప్పందాలు జరిగాయని, 6లక్షల మందికి ఉద్యోగావకాశాలు టీడీపీ ప్రభుత్వం కల్పించిందని అన్నారు. ఏటా డీఎస్సీ నిర్వహిస్తానని, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని జగన్ ఊదరగొట్టాడని అన్నారు. ప్రభుత్వ విధానాలతో విసిగిపోయిన యువత బలవన్మరణాలకు పాల్పడుతోందని. ప్రతి 4 రోజులకు ఒక యువకుడు చనిపోతున్నాడని ఆయన వివరించారు. రాష్ట్రంలోని యువతులపై లైంగిక దాడులు ఎక్కువయ్యాయని జగన్ పెంచిపోషిస్తున్న డ్రగ్ మాఫియే ఇందుకు కారణమని ఆరోపించారు.

## సంక్షిప్తం

### ప్రోత్సాహం

లోకేశ్ ఎప్పుడూ యువత గురించే ఆలోచిస్తారని ప్రతి పక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా ఆయన వారిని ప్రోత్సహిస్తుంటారని మాజీ ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప అన్నారు.

### అస్తవ్యస్థ పాలన

రైతులు, యువత, మహిళల సమస్యలు వినే పరిస్థితిలో సీఎం జగన్ లేరని మాజీఎంపీ నిమ్మల కిష్టప్ప విమర్శించారు. లోకేష్ పాదయాత్రలో యువతే ముందుండాలని కోరారు.

### సమర్థుడు

టీడిపి వ్యవస్థాపకుడు, ఎన్టీఆర్ ధైర్య సాహసాలు, చంద్రబాబులోని సహనం, పనితనాన్ని లోకేశ్ పుణికిపుచ్చుకున్నాడని శాసన మండలి మాజీ చైర్మన్ షరీఫ్ అన్నారు.

### కీచకపాలన

జగన్‌కు బుద్ధి చెప్పడానికి ప్రతి మహిళా, ప్రతి బిడ్డా లోకేష్‌ను ఆదరించాలని తెలుగుమహిళ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వంగలపూడి అనిత కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో కీచక పాలన సాగుతోందని, దీనికి మహిళలు, చిన్నారులపై జరుగుతున్న దారుణాలే నిదర్శనమని అన్నారు. జగన్ పాలనలో మహిళల మనుగడే ప్రశ్నార్థకంగా మారిందని విమర్శిచారు.



LISTEN

మంగళగిరిలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో యువగళం జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, తెలుగుదేశం నాయకులు

విమర్శ

## జగన్ పాలనలో యువత నిస్తేజమైంది



వైసిపి ప్రభుత్వం చేతగానితనం, అసమర్థత, అవినీతి, దోపిడీతో రాష్ట్ర యువశక్తి కుదేలైందని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. మద్యపాన నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన జగన్, రాష్ట్రంలో కల్తీమద్యాన్ని ఏరులై పారిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన యువశక్తిని జగన్ మత్తులో జోగేలా చేస్తున్నారని విమర్శించారు.

ఆరోపణ

## యువతను మోసగించిన జగన్: కాల్వ

యువగళం పేరుతో లోకేష్ చేపట్టే పాదయాత్ర, జగన్‌ని నమ్మి మోసపోయిన లక్షలాది యువత ఆక్రోశం, ఆవేదనలకు ప్రతి రూపమని మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. ఉద్యోగ, ఉపాధి లేక వ్యవసాయాన్ని నమ్ముకున్న యువకులు కూడా జగన్ ప్రభుత్వ మోసాలతో నిరాశా, నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. యువత ఆశలను లోకేష్ నిజం చేస్తారని అన్నారు.

# మృతుల కుటుంబాలకు చంద్రబాబు పరామర్శ

కందుకూరు దుర్ఘటనలో దేవినేని రవీంద్రబాబు (ఆత్మకూరు), కలవకూరి యానాది (కొండముడుసుపాలెం), యాటగిరి విజయ (ఉలవపాడు), కాకుమాని రాజా (కందుకూరు), మరలపాటి చినకొండయ్య (గుళ్లపాలెం), పురుషోత్తం (కందుకూరు), రామయ్య (గుళ్లపాలెం), మధుబాబు మృతి చెందారు. మృతుల కుటుంబాలకు బొబ్బిలి టీడిపి ఇన్‌ఛార్జ్ బేబినాయన రూ.50వేలు వంతున ఆర్థిక సాయం ప్రకటించారు.

















